నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 22 జూలై 2024 తెలంగాణ ప్రాంతీయం



# కలకోవలో విషాదం

- బోరు బావిలో దిగి రైతు మృతి
- క్రేన్ సహాయంతో మృతదేహం వెలికితీత
- ఘటనాస్థలంలో చర్యలు చేపట్టిన తహసిల్దార్ ఆంజనేయులు
- వర్షా బావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తతో మెలగాలి

**మునగాల,జులై 21 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఆదివారం పెను విషాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళితే కలకోవ గ్రామానికి చెందిన కొమ్రరాజు లక్ష్మయ్య తన వ్యవసాయ భూమిలో బోరు బావిలో మోటార్ దించేందుకు దిగి ప్రమాదవశాత్తు ఊపిరాడక మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బోరు మోటర్ కు దాదాపు 20 అడుగుల మేర రెండు ఫీట్ల గూనలు వేసి లోపల బోరును ఏర్పాటు చేశారు. ఆదివారం మోటార్ మరమత్తులో భాగంగా పై భాగం నుంచి లోపలికి దిగిన లక్ష్మయ్య మరమ్మతులు చేస్తూనే ఊపిరాడక మృతి చెందాడు. బోరు బావిలో ఉన్న లక్ష్మయ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించి హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు మునగాల తహసిల్దార్ ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకొని వెనువెంటనే క్రేన్ సహాయంతో బోరు పైన ఉన్న గునలను తొలగించి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.... వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మండల పరిధిలోని రైతులు, ప్రజలు అప్రమత్తతో, జాగ్రత్తలతో మెలగాలని విద్యుత్ మోటార్లకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాలు, గాలుల వల్ల స్తంభాలు పడిపోవటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో పాటు కరెంటు తీగలు తెగిపడే అవకాశం ఉన్నందువల్ల వ్యవసాయ భూముల్లో, గ్రామాల్లో వీటి పట్ల అవగాహనతో పాటు చాలా జాగ్రత్తగా మసలుకోవాలని కోరారు. ప్రమాదవ శాత్తు మరణించిన కొమ్రరాజు లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలకు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







# 'ఆసరా'లో 'చిల్లర' చీటింగ్

- పేరుకు రూ.16, మొత్తం కలిస్తే జీతం కంటే ఎక్కువ
- అడిగితే బుక్ వెనుకాల రాసిన వచ్చేనెలలో ఇస్తా..!
- వీళ్ళు అడగరు.. వాళ్ళు ఇవ్వరు..? అధికారులు పట్టించుకోరు ?

**కేసముద్రం, జులై 20 (నినాదం న్యూస్)** ఆసరా పింఛన్ల పంపిణీలో కొందరు సిబ్బంది పైన రూ.16 నొక్కేస్తున్నారు. చిల్లర లేదనే సాకుతో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన మొత్తంలో నుంచి రూ.16 స్వాహా చేస్తున్నారు. చిల్లరే కదా అనుకొని లబ్దిదారులు వదిలేస్తుండగా ఇదే అదునుగా భావిస్తున్న సదరు పింఛన్ చెల్లింపు సిబ్బంది రూ. వేలల్లో దండుకుంటున్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అసరా పింఛన్ల పథకం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా దివ్యాంగులకు రూ.4,016, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా రూ.2,016 వంతున పింఛన్లు అందజేస్తుంది. ఏది ఏమైనా అసరా పింఛన్ల పంపిణీలో చిల్లర పెద్ద సమస్యగా మారింది. చిల్లర తెచ్చిన లబ్దిదారులకు మొత్తం సొమ్ము ఇస్తుండగా, చిల్లర తేని పింఛనుదారులు. మోసపోతున్నారు. 10మందిలో ఏడు, ఎనిమిది మందికి చిల్లరలేదనే సాకుతో పైన పదహారు ఇవ్వడం లేదు. దీంతో లబ్ధిదారులకు చెందాల్సిన సొమ్ము పక్కదారి పడుతోంది. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని ఆసరా పింఛన్ దారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. తనకు రావలసిన పింఛన్లో పైన రావలసిన రూ.16 ఇవ్వడం లేదని, గట్టిగా ప్రశ్నిస్తే చిల్లర లెవ్వు బుక్ వెనుకాల రాసిన, వచ్చేనెలలో ఇస్తా... అని సాకు చెపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# రేణు శ్రీకి మెరుగైన వైద్యం అందించాలి

- శ్రీచైతన్య కాలేజ్ గుర్తింపును రద్దు చేయాలి బాధిత కుటుంబాన్ని ఆర్థికంగాఆదుకోవాలి
- ఎం ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం డిమాండ్

**మహేశ్వరం, జులై 21 ( నినాదం న్యూస్)** హైదరాబాద్ కొత్తపేట ప్రాంతంలో శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్నటువంటి ఆర్ రేణు శ్రీ, బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరం . మార్కులు తక్కువ వస్తున్నాయని నేపంతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఏ రాంబాబు నాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాంధీ నాయక్ ,గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు ఎం చందర్ నాయక్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శిజె శివ నాయక్ ,గిరిజన సంఘం నాయకులు హరీష్ నాయక్ లక్పతి నాయక్ "సంస్కృతి ఎడిటర్ రామావత్ ధర్మానాయక్ తదితరులు డిమాండ్ చేశారు.ఎం. ధర్మనాయక్ మాట్లాడుతూ... నాగర్ కర్నూలు



జిల్లా అచ్చంపేట మండలం , చేదురుబావి తండకు చెందిన గిరిజన విద్యార్థి. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పిల్లలతో చెలగాటవాడుతూ మార్కుల వేట కోసం తమ ఆర్థిక దోపిడీని కొనసాగించడం కోసం పిల్లల మీద ప్రయోగం చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని వారు అన్నారు ఇటువంటి కాలేజీని తక్షణమే తమ గుర్తింపును రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన నిలబడాలని వారు అన్నారు ఆత్మహత్యకు పాల్పడ్డ అటువంటి రేణు శ్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం ఎంతకీ రాకపోవడంతో -మిగతా 2లో

# ఎస్‌సి మోర్చా కార్యదర్శి ఎన్నిక

- ఆరెపల్లి అశోక్ ను జిల్లా కార్యదర్శిగా నియమించిన బిజెపి రంగారెడ్డి ఎస్ సి మోర్చ అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్

**చేవెళ్ళ జులై 21(నినాదం న్యూస్):౹-** చేవెళ్ల గ్రామానికి చెందిన ఆరేపల్లి అశోక్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త పార్టీకి పునాది అన్నారు. అనంతరం కార్యదర్శిగా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ... తమపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన పార్టీ నేతలకు కార్యకర్తల కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు ప్రజా సమస్యలపై పోరాడుతూ... శక్తివంచన లేకున్నా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర నాయకులు కంచర్ల ప్రకాష్, బోస్ పల్లి ప్రతాప్ హాజరయ్యారు.



# విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు

**కోదాడ,జూలై 21 (నినాదం న్యూస్):**
పట్టణంలో పలు దొంగతనాలు చేసిన దొంగ అరెస్టు అయిన సంఘటన పట్టణంలోని బంగారు దుకాణాల బజార్లో ఆదివారం చోటుచేసుకుంది. టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం మామకన్ను గ్రామానికి చెందిన అలియాస్ అఫ్రోజ్ అలియాస్ అప్పు. అను వ్యక్తి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన బాబాయి వద్ద పెరిగినాడు ఇతనికి తన స్నేహితుల ద్వారా తాగడం, ఆవారాగా తిరగడం బెట్టింగులు అలవాటు అయ్యి తన విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు చేయడం అలవాటు చేసుకుని దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ఇండ్లలో, కోదాడ పట్టణంలో మూడు ఇండ్లలో తాళాలు పగలగొట్టి బంగారు, వెండి వస్తువులు దొంగలించినాడు. ఆ బంగారు వెండి వస్తువులను అమ్ముటకు ఆదివారం నాడు పట్టణంలోని బంగారు దుకాణాల బజారు నందు పోలీసులు



వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుబడినాడు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 16 గ్రాముల బంగారు ఆభరణాలు 100 గ్రాముల వెండి వస్తువులు 50 గ్రాముల బంగారు ఆభరణాలు 33 గ్రాముల బంగారు ఆభరణాలు పాల్వంచ కేసులు ఒక కేజీ 400 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ మొత్తం సుమారు 8 లక్షల 35 వేల రూపాయల వరకు ఉంటుంది అని తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు

**చింతపల్లి, జూలై 21 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణిమ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత అద్భుతంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటలకు నగర సంకీర్ణత తో ప్రారంభమైన కార్యక్రమాలను శేజ్ హారతి తో ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా యాగశాలలో వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. గురు పూర్ణిమ పర్వదినం సందర్భంగా ప్రత్యేకించి స్వామివారికి శంఖాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.



అనంతరం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారికి లక్ష మల్లెపూలతో అభిషేక కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. సుమారు 5000 మంది భక్తులు ఈ వేడుకలలో చూసి తరించారు గురుపూర్ణిమ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనా వద్ద బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . పూజా కార్యక్రమాలను కొడకొండ్ల శ్రీరామ శరన్ శర్మ ,శివ కిరణ్ ల ఆధ్వర్యంలో ఘనగ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మం ఛానల్ ప్రవచకులు సాయి శ్రీనివాస్ శంఖు యొక్క విశిష్టతను చాలా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, పావని దంపతులు, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, చంద్రకళ దంపతులు, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కృష్ణ వేణమ్మ దంపతులు, ఆలంపల్లి చంద్రశేఖర్ సరస్వతి దంపతులు, కొమిరిశెట్టి అశోక్ ఇందిరా దంపతులు, అలంపల్లి పాండురంగయ్య మణెమ్మ దంపతులు, ముచ్చర్ల యాదగిరి భాగ్యలక్ష్మి దంపతులు, కుంభం పుల్లారెడ్డి సుకన్య దంపతులు, హెూమము యాగము కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు

**చింతపల్లి, జూలై 21 ( నినాదం న్యూస్)**
రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చిన బూత్ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్,కుర్మపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఓ బి సి.మోర్చ కార్యదర్శి ,కోశాధికారి వెన్నం శేఖర్,రాజేష్ సాగర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శులు కట్ట సైదులు,బొడ్డు మహేష్, బి జె వై ఎం.



అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటీ మధు, వనం శేషు,మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, గొడుగు శ్రీనివాస్ యాదవ్,కట్ట జంగయ్య,పల్లపు శ్రీనివాస్,జక్కుల రమేష్, శిరమోని రాజు, దుగ్యాల సంతోష్,కుందేళ్ళ,శ్రీశైలం,ఆదినారాయణ,సాయి, లింగం,శివ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- ఆలయ పూజారి సత్య పండిట్



**మల్కాజిగిరి, జులై 21(నినాదం న్యూస్)**
ఆనంద్‌బాగ్‌లోని సాయి బాబా ట్రస్ట్, సాయిబాబా ఆలయములో ఆదివారం క్రోధి నామ సంవత్సర ఆషాఢ మాసం పూర్ణిమ, గురు పూర్ణిమ సందర్భంగా సాయి బాబా అభిషేకం, నూతన వస్త్రా లంకరణ, ప్రత్యేక పూజలు, శ్రీ సత్యనారాయణ వ్రతం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు. సాయంత్రం బాబా పల్లకి సేవను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని భక్తి శ్రద్ధలతో, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ పూజారి సత్య పండిట్ తెలియజే శారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు, చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఏవో

**మునగాల,జులై 21 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఇస్తున్న రైతు బీమా పథకం కోసం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని... కొత్త పట్టాదారు రైతులకి ఈ సంవత్సరం జూన్ 28 వరకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని, అదేవిధంగా గతంలో రైతు బీమా చేసిన రైతులు బీమా లో మార్పులు చేర్పులు, ఆధార్ లో మార్పులు, నామిని చనిపోతే మార్పుల కొరకు జులై 30 లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కొత్తగా పాస్ బుక్కులు పోయిన రైతులు మాత్రమే రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని... వారు దరఖాస్తు తో పాటు రైతు పట్టాదారు పాసు పుస్తకము లేదా తహసిల్దార్ డిజిటల్ సంతకం చేసిన డిఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు నఖలును వ్యవసాయ శాఖ కార్యాలయంలో స్వయంగా సంతకం చేసి ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని, అదేవిధంగా ఆధార కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్స రాలు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని మునగాల వ్యవసాయ అధికా రి బి అనిల్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

# చొప్పదండి సబ్ ఇన్స్పెక్టర్‌గా జి.అనూష

**చొప్పదండి జులై 21( నినాదం న్యూస్)**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 11 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ గత శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. కాగా ఈ బదిలీల్లో భాగంగా కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలో గల చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. పనిచేస్తున్న ఉపేంద్రచారి బదిలీ కాగా ఆయన స్థానంలో 2018 బ్యాచ్ కు చెందిన జి.అనూష చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామడుగు ఎస్సైగా, అనంతరం రామగుండం కమీషనరేట్ కు బదిలీ పై వెళ్లిన ఆమె ఇటీవలే కరీంనగర్ కమీషనరేట్ కు బదిలీ పై వచ్చారు.



## అంగన్వాడి కేంద్రంలో
# అమ్మ మాట,అంగన్ వాడి బాట



**బెల్లంపల్లి జులై 21 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 65డీప్ అంగన్వాడి కేంద్రంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల15నుండి 20వరకు విద్యార్థులకు విద్యాభ్యాసం,ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, పౌష్టికాహారం విలువలు తదితర అంశాలపై పలు రకాల కార్యక్రమాలు నిర్వహించినట్లు అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు కొంక పద్మావతి తెలిపారు.అందులో భాగంగానే శనివారం ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్(ఈసిసిఈ)రోజులో భాగంగా 3సంవత్సరాల ఆరియాన్ ఖాన్ అనే చిన్నారికి అక్షరాభ్యాసం చేయించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మంతెన ధనలక్ష్మి,పలువురు చిన్నారుల తల్లులు,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వంజిరి రైల్వే అండర్ బ్రిడ్జ్ రవాణాను పునరుద్ధరించండి

**కాగజ్ నగర్ జులై 21 (నినాదం న్యూస్)** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజిరి గ్రామానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మితమవుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంత  రాయం ఏర్పడింది. శనివారం సిర్పూర్ శాసనసభ్యులు రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. వెంటనే మోటార్లు పెట్టి నీటిని తోడివేసి రాకపోకలను పునరుద్ధరించాలని వారిని ఆదే శించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ రైల్వే సెక్షన్ ఇంజనీర్ ప్రసాద్, భాజపాజిల్లా కోశాధికారి అరుణ్ లోయా,డోంగ్రే కార్తీక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు సంబురాలు
**భవానీ మందిర్‌లో గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు**



**మక్తల్, జూలై 21 (నినాదం న్యూస్):** మక్తల్ పట్టణంలోని నల్లజానమ్మ ఆలయం వద్ద ఆదివారం భవసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆశాఢ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశాఢ మాసంలో వచ్చే ఏకాదశి రోజు పూజలు నిర్వహించి, ఉపవాస దీక్షలు చేపట్టి మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని సంఘం మహిళ రంజన అన్నారు. గోరింటాకుతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. చేతి వద్దకు క్రిమి కీటకాలు చేరవన్నారు. కార్యక్రమంలో భవసార క్షత్రియ సంఘం ఉపాధ్యక్షురాలు మహేంద్రకర్ విజయలక్ష్మి, నౌలె అనసూయ, కోశాధికారి సరిత, ప్రధాన కార్యదర్శి మాధురి, లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, అనిత, అరుందతి, మాధురి, రేణుకభాయ్ పాల్గొన్నారు.

**ఊట్కూర్ :** ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు గోరింటాకును తీసుకొచ్చి అమ్మవారి ముందు పెట్టి పూజలు చేశారు. అనంతరం ఆకులను రుబ్బి మెహందీగా మార్చి చేతులకు పెట్టుకున్నారు. కార్యక్రవంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు అశోక్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రాధా ప్రకాష్ పాల్గొన్నారు.

**నినాదం కథనానికి స్పందన**

## ప్రహరీ, ప్రధాన గేటు ఏర్పాటుకు
# అధికారుల విరాళాలు
### అత్యవసర సమావేశంలో తీర్మానం..





**బెల్లంపల్లి జులై 20 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సమస్యలు విలయతాండవం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని పట్టించుకునేది ఎవరు అనే శీర్షికన శనివారం కథనం ప్రచురించబడింది.నినాదం తెలుగు దినపత్రిక కథనానికి స్పందించిన స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు శనివారం పాఠశాల ఆవరణలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాఠశాలకు ప్రహరీ గోడ,అత్యవసరంగా


ప్రభుత్వ పాఠశాలను పట్టించుకునే వారెవరు?

ప్రధాన ద్వారానికి గేటు మరో 2 రోజులలోగా ఏర్పాటు చేయడానికి ఎంపిడిఓ,ఎంఈఓ లు స్వయంగా విరాళాలు ఇచ్చి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుండి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి కొత్త గేటును ఏర్పాటు చేసెందుకు తీర్మానం చేసారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత,విద్యా కమిటీ చైర్మన్,సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి తపస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి పారిశ్రామికవేత్త టిఆర్ఎస్ నేత స్వర్గం రవి

- **ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక.**
- **పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్.**
- **సొంత గూటికి రావడం సంతోషంగా ఉంది.స్వర్గం రవి**

**జమ్మికుంట, జులై 21 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త స్వర్గం రవి వారం నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వర్గం రవిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. స్వర్గం రవి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తూ హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. అనంతరం జరిగిన పరిణామాలతో పార్టీ కార్యకలాపాలకు దూరంగా



ఉంటూ వస్తున్నారు.

**స్వర్గం రవి రాకతో పార్టీ మరింత బలోపేతం**
**- వొడితల ప్రణవ్, నియోజకవర్గ ఇన్చార్జ్**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త స్వర్గం రవి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల ఆ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం చెందుతుందని ప్రణవ్ తెలిపారు.

**పార్టీ బలోపేతం కొరకు**
**సాయి శక్తుల కృషి చేస్తా.**
**-ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ నేత స్వర్గం రవి.**

నేను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశానని ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లానని తిరిగి తన సొంత గూటికి రావడం సంతోషంగా ఉందని స్వర్గం రవి తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు పని చేస్తానని ఆయన అన్నారు. నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.





**క్వారీ దుర్గాదేవిని ఆదివారం దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు దంపతులు**